పట్టణాభివృద్ధికి చర్యలు

● ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

ఎదులాపురం, జూన్ 29 : ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి పూర్తి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ స్పష్టం చేశారు. ఆదిలాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం శనివారం చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. వివిధ అంశాలపై కౌన్సిల్ సభ్యులు విస్తృతంగా చర్చించారు. ముందుగా అనారోగ్యంతో తనువు చాలించిన మున్సిపల్ జవాన్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండా ప్రకారం చర్చకొనసాగింది. మొత్తం 15 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టగా అందులో 14 అంశాలకు సభ్యులు అమోదం తెలిపారు. పాత మున్సిపల్ కార్యాలయం కింద గల దుకాణాల వేలం నిబంధనల ప్రకారం జరగలేదని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు చైర్మన్‌కు

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ మాట్లాడుతూ పాత మున్సిపల్ కార్యాలయ షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణల వేలానికి సంబంధించిన అంశం మినహాయిస్తే మిగిలిన ఎజెండాను సభ్యులు ఆమోదించినట్లు తెలిపారు. మిగిలిన 45 దుకాణాలకు సంబంధించిన టెండర్ ప్రక్రియ సైతం త్వరలో పూర్తి చేస్తామని ,తైబజార్, పశువధశాల టెండర్ ప్రక్రియ ముగిసిందని పేర్కొన్నారు. కేఆర్కే కాలనీలో నీటి సరఫరా కోసం రూ.41లక్షలు మంజూరు చేస్తూ ఎజెండాలో పొందుపరచడం జరిగిందన్నారు. పట్టణ వాసుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, కౌన్సిలర్లు భరత్‌కుమార్, బండారి సతీశ్, ఉష్కం రఘుపతి, లక్ష్మణ్, ఆకుల ప్రవీణ్‌కుమార్, అంబకంటి అశోక్, అర్చన, రామెల్లి శ్రీలత, సంగీత, తదితరులు పాల్గొన్నారు.

బోథ్ వారసంతకు వేలం పాట

బోథ్, జూన్ 29 : బోథ్‌లో ప్రతి మంగళవారం నిర్వహించే వార సంతకు శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం పాట నిర్వహించారు. సోలంకి రాములు రూ.4,11,500కు దక్కించుకున్నారు. వేలం పాటలో తొమ్మిది మంది పాల్గొన్నారు. పంచాయతీ ప్రత్యేకాధికారి అయిన ఎంపీడీవో రమేశ్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య పాల్గొన్నారు. తైబజార్ 9 నెలల పాటు ఉంటుందని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొన్న పలువురు వారసంతలో మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

నేడు ఆర్ఎస్ఎస్ సమావేశం

నిర్మల్ అర్బన్, జూన్ 29 : నిర్మల్‌లోని దేవరకోట దేవస్థాన ప్రాంగణంలో ఆదివారం ఉదయం 6.30 గంటలకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నగర సమావేశం నిర్వహించనున్నట్లు నగర సంఘ్ చాలక్ డాక్టర్ ప్రమోద్ చంద్రారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, ప్రజలు హాజరుకావాలని పేర్కొన్నారు.

సంతాపం ప్రకటించిన మాజీమంత్రి

ఎదులాపురం, జూన్ 28 : బీజేపీ సీనియర్ నేత రాథోడ్ రమేశ్ మరణం తీరనిలోటని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. టీడీపీ ప్రస్థానంలో రాథోడ్ రమేశ్‌తో కలిసి పంచుకున్న స్నేహపూర్వక సంబంధాలు ఎప్పుడు మరువలేనివని గుర్తు చేసుకున్నారు.

పీసీసీ మాజీ అధ్యక్షుడు డీఎస్ శ్రీనివాస్ మృతి పట్ల మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు.

సీపీఎం సంతాపం

ఎదులాపురం, జూన్ 29 : మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అకాల మరణం పట్ల సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనల మల్లేశ్, లంక రాఘవులు, సీనియర్ నాయకుడు బండి దత్తాత్రి సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రాథోడ్ రమేశ్ మృతి తీరని లోటు

భైంసా, జూన్ 29 : మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే రామారావు పటేల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, ఎంపీగా ప్రజానీకానికి ఎన్నో సేవలు అందించారన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

రాథోడ్ రమేశ్ సేవలు చిరస్మరణీయం

ఖానాపూర్, జూన్ 29: ఖానాపూర్ నియోజకవర్గ మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ రమేశ్ ఆకాల మరణం పట్ల బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ శనివారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎదులాపురం, జూన్ 29 : మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అకాల మరణం ప్రజలకు తీరని లోటు అని తెలంగాణ నాల్గుగో తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ అన్నారు. ఉట్నూర్‌లోని నివాసంలో రాథోడ్ రమేశ్ భౌతికకాయానికి నివాళులర్పించారు. ఇక్కడ ఉట్నూర్ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బలరాం, అయూబ్ ఉన్నారు.

సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

ఉట్నూర్ రూరల్, జూన్ 29: మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ మృతి పట్ల ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆయన స్వగృహంలో భౌతికకాయానికి బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

నిర్మల్ అర్బన్, జూన్ 29 : అభివృద్ధి పనులు వేగవంతం చేసి నిర్మల్‌లోని అన్ని వార్డుల్లో సీజనల్ వ్యాధుల నియంత్రణకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శనివారం నిర్మల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. చైర్మన్ అదనపు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. పట్టణ అభివృద్ధిపై చర్చించారు. కౌన్సిల్ సభ్యుల ఎజెండాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పట్టణంలో వీధి కుక్కలు ప్రజలపై చేస్తున్న దాడి, వర్షాకాలంలో శానిటేషన్ పనులు, ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఈ సంతోష్, ఏఈ హరిభువన్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

నిధులను కేటాయించాలని వినతి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్

నిర్మల్‌లోని వార్డుల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కౌన్సిలర్ తౌహీద్ ఉద్దీన్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు నిర్మల్ బల్దియాకు రావడం లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ నిధులతో పాటు తాజా నిధులు సకాలంలో వచ్చేటట్లు చూడాలని కోరారు. నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

నిర్మల్ చైన్‌గేట్, జూన్ 29 : వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండడంతో వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్ అన్నారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో శనివారం ఫార్మాసిస్టులు, సీనియర్ అసిస్టెంట్లకు వివిధ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలను భద్రపరిచే కోల్డ్‌సైన్ వ్యవస్థను సరైన పద్ధతిలో నిర్వహించాలని కోరారు. అధిక వర్షాల వల్ల ఫ్లడ్స్ వచ్చే అవకాశం ఉన్న గ్రామాల్లో పంపిణీ చేయడానికి ఎమర్జెన్సీ మెడికల్ కిట్స్‌ను అందుబాటులో పెట్టుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

సోన్, జూన్ 29: నిర్మల్ మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన కోట భూమన్న, సాకలి సాయన్న, గంగన్నలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, రోడ్డు ప్రమాదంలో బేడం ముత్తన్న మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను శనివారం నిర్మల్ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజారెడ్డి, ఎంపీటీసీ విలాస్, అశోక్, సాయన్న, రాములు ఉన్నారు.

గుట్కా స్వాధీనం

గుట్కాను పట్టుకున్న పోలీసులు

భైంసా,జూన్ 29: భైంసాలోని పలు దుకాణాలు, పాన్ షాపుల్లో ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు శనివారం పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సుమారు రూ. 6 లక్షల విలువ జేసే గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ రాజారెడ్డి తెలిపారు. ఇక్కడ పట్టణ ఎస్ఐ షరీఫ్, నారాయణ్ సింగ్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు తప్పిన ప్రమాదం

ప్రమాదానికి గురైన ఆటో

బజార్‌హత్నూర్, జూన్ 29 : బజార్‌హత్నూర్ మండలం దేగామ గ్రామ సమీపంలోని మోర్కండి ఎక్స్ రోడ్డు వద్ద గల మూలమలుపు సమీపన గోకొండ గ్రామం నుంచి బజార్‌హత్నూర్ ఆదర్శ పాఠశాలకు వస్తున్న విద్యార్థుల ఆటో లోయలోకి దూసుకెళ్లి చెట్టును ఢీ కొట్టింది. విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది స్వల్పగాయాలతో బయటపడ్డారు. గాయాలైన విద్యార్థులను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి చికిత్స అందజేశారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

సారంగాపూర్, జూన్ 29: మండలంలోని మల్లక్ చించోలిలో పేకాట ఆడుతున్న ఏడుగురిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. గ్రామ శివారులోని వైకుంఠధామం సమీపంలో పేకాట స్థావరంపై ఎస్ఐ ఆధ్వర్యంలో దాడులు చేపట్టారు. ఏడుగురి వద్ద రూ. 8660 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చేపలు పట్టడానికి వెళ్లి.. మృత్యు ఒడిలోకి..

సోన్, జూన్ 29: సోన్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన రుసున్‌కుంటే సూర్య (23) అందరితో కలిసి ఉదయం 6.30 గంటలకు ఎస్సారెస్పీలోకి చేపలు పట్టేందుకు వెళ్లాడు. వలలో పడిన చేపలను తెప్పపై పెడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో పడిపోవడంతో తన కాళ్ల నుంచి నడుము వరకు చేపల వల చుట్టుకుంది. ఆ వల చుట్టుకోవడంతో సూర్య నీటిలోనే మునిగిపోవడంతో గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ సంతోషం రవీందర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జీవనోపాధి కోసం వెళ్లి..అనారోగ్యంతో మృతి

వెంకటేశ్(ఫైల్)

దస్తురాబాద్,జూన్29 : దస్తురాబాద్‌కు చెందిన బరిగేల వెంకటేశ్(35) జీవనోపాధి, కుటుంబ పోషణ కోసం సౌత్ ఆఫ్రికాకు వెళ్లాడు. అక్కడ అనారోగ్యానికి గురి కాగా రెండు రోజుల క్రితం దవాఖానలో చేరి చికిత్స పొందుతున్నాడు. శనివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతనికి భార్య, కొడుకు (12), కుతూరు(7) ఉన్నారు. చిన్న వయస్సులో మృతి చెందడంతో మండల కేంద్రంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి. కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.

రైతు రుణమాఫీకి కట్టుబడి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం

జైనథ్, జూన్ 29: రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీకి కట్టుబడి ఉందని ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్మిస్తున్న సహకార బ్యాంకు భవన నిర్మాణ పనులను అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. రైతురుణమాఫీ విషయంపై జైనథ్ సహకార బ్యాంకు మేనేజర్ శైలేందర్‌తో కలిసి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో సీఈవో గంగన్న, సూపర్‌వైజర్ స్వామి, ఎంపీటీసీ సుదర్శన్, నాయకులు గడ్డం జగదీశ్ రెడ్డి, హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఇచ్చోడ, జూన్ 29 : వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి సాగర్ అన్నారు. శనివారం కోకస్‌మన్నూర్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల కేసులలో పరిశోధన కీలకం

ఎదులాపురం, జూన్ 29 : మాదకద్రవ్యాల కేసులలో పరిశోధన కీలకంగా వ్యవహరిస్తుందని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. మాదకద్రవ్యాల కేసులలో పరిజ్ఞానాన్ని, పరిశోధనలు పెంపొందించేందుకు జిల్లా ప్రత్యేక పీపీ ముస్కు రమణారెడ్డి ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సీఐలు, ఎస్ఐలు, రైటర్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ గౌష్ ఆలం మాట్లాడుతూ మాదకద్రవ్యాల కేసులలో పరిశోధన ఎలా చేయడం, కేసు నమోదు ఏఏ పరిస్థితులను బట్టి చేయడం, దర్యాప్తు నిర్వహించి చార్జిషీట్ దాఖలు చేసే సమయంలో తీసుకోవాల్సిన పద్ధతులను వివరించారు. సందేహాలకు, సమస్యలకు ప్రత్యేక పీపీని సంప్రదించవచ్చన్నారు. అనంతరం ప్రత్యేక పీపీ ఎం రమణారెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆపరేషన్ బీ సురేందర్‌రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, సీఐలు సత్యనారాయణ, అశోక్, ఫణిదర్, శ్రీనివాస్, ఎస్ఐలు, రైటర్స్, ఐటీకోర్, డీసీఆర్బీ సిబ్బంది పాల్గొన్నారు.

జీవితాన్ని ఆనందంగా గడపాలి

ఎదులాపురం, జూన్ 29 : పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఎస్పీ గౌష్ ఆలం సూచించారు. శనివారం ఆదిలాబాద్ పోలీసు ముఖ్య కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఎస్ఐ సుంకరి సాయన్న, హెడ్ కానిస్టేబుల్ కే

మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం

గణపతిలకు పూలమాల వేసి శాలువాలతో సత్కరించి బహుమతి ప్రదానం చేసి సాగనంపారు. కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, పోలీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సీసీ దుర్గం శ్రీనివాస్, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

బెటాలియన్‌లో...

యాపల్‌గూడ రెండో బెటాలియన్‌లో సుదీర్ఘ సేవలు అందించి పదవీ కార్యాలయ సూపరింటెండెంట్ ఎంఏ జోసెఫిన్ విరమణ పొందారు. శనివారం బెటాలియన్ సమావేశ మందిరంలో కమాండెంట్ నితిక పంత్ జోసెఫిన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఎం జయరాజు, అసిస్టెంట్ కమాండెంట్లు ఏజేపీ నారాయణ, రాథోడ్ దేవీదాస్, ఆర్ఐ, ఆర్ఎస్ఐలు ,సిబ్బంది పాల్గొన్నారు.

పాత పింఛన్‌కు ఎంపీలకు లేఖ

కుంటాల, జూన్, 29 : పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించేలా ముఖ్యమంత్రిపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎనిమిది మంది లోక్‌సభ సభ్యులకు శనివారం లేఖలు రాసినట్టు సీపీఎస్ ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు అన్నారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నికల ముందు పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పిన హామీ ఇచ్చి మేనిఫెస్టోలో చేర్చారని అన్నారు. హామీ మేరకు వీలైనంత త్వరలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఎంపీలను లేఖల ద్వారా కోరానని చెప్పారు. 2 లక్షల పై చిలుకు మంది సీపీఎస్ కుటుంబ సభ్యుల ఓట్లు వేసామని అందుకే వీలైంతన త్వరగా సీపీఎస్ రద్దును కోరుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

అక్రమంగా అడవిపందులను రవాణా చేస్తే కఠిన చర్యలు

నిందితులను కోర్టులో హాజరుపరిచిన ఫారెస్టు అధికారులు

భైంసా, జూన్ 29 : అడవి పందులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భైంసా ఎఫ్ఆర్వో రాథోడ్ రమేశ్ అన్నారు. శనివారం భైంసా అటవీ శాఖ పరిధిలో బాసర అటవీ శాఖ తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అందులో 14 అడవి పందులు ఉన్నాయని గుర్తించి పట్టుకోవడం జరిగింది. వాటిని రేంజ్ కార్యాలయానికి తరలించి ఇద్దరు నిందితులను కోర్టులో హాజరుపరచడం జరిగింది. అడవి పందులను అడవిలో వదిలి వేయడం జరిగిందన్నారు. పట్టుకున్న వారిలో డీఆర్వో ఇర్ఫానొద్దీన్, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్లు హరిలత, స్రవంతి, బాసర అటవీ శాఖ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లెనిన్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

సారంగాపూర్: అవగాహన కల్పిస్తున్న డీపీవో శ్రీనివాస్

సారంగాపూర్, జూన్ 29: వానలం కాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం సారంగాపూర్‌లో గృహాలను సందర్శించి ఇంటి పరిసరాల్లో నీటితొట్లు, పాతకూలర్, కొబ్బరి బొండాలు, పాతబకెట్లు, వాడని టైర్లు, వాడని ప్లాస్టిక్ డబ్బాలు, రంజన్లు తదితర వస్తువులలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని ప్రజలకు సూచించారు. డీఎల్‌పీవో రమేశ్, ఎంపీవో తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోపికృష్ణ పాల్గొన్నారు.


బోథ్: నిల్వ నీటిని పారబో

బోథ్, జూన్ 29 : పరసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా విభాగం ఇచ్చోడ సబ్ యూనిట్ అధికారి ఎస్ రవీందర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీని సందర్శించారు. పాత డ్రమ్ములు, కుండీలు, టైర్లు తదితర వాటిలో నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. కార్యక్రమంలో హెచ్ఏ గోవ స్తున్న సబ్ యూనిట్ అధికారి ర్ధన్, ఆశకార్యకర్త పద్మ పాల్గొన్నారు.

రైతన్నలకు చేయూతగా రైతుభరోసా


మాట్లాడుతున్న జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి

తలమడుగు, జూన్ 29 : రాష్ట్రంలోని రైతులకు చేయూతగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా కల్పిస్తుందని జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతుభరోసా(రైతుబంధు)పై రైతుల సలహాలు, సూచనల కోసం మహాజన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీవో మోహన్, జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి, డైరెక్టర్ వనమాల, సీఈవో శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

సాయినగర్‌లోని సమస్యలు పరిష్కరించాలి

ఇండ్ల మధ్యలో పెరిగిన పచ్చిమొక్కలు, ముళ్ల పొదలు

బోథ్, జూన్ 29: బోథ్ గ్రామ పంచాయతీ పరిధిలోని సాయినగర్ కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు. కాలనీలోని ఇండ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో పెరుగుతున్న పిచ్చి మొక్కలు, ముళ్ల పొదల కారణంగా విష జంతువులు ఇండ్లలోకి వస్తున్నాయని పేర్కొన్నారు. మురుగు కాల్వల నిర్వహణ సరిగా లేక మురుగు నీరు రోడ్లపైకి వస్తుందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పరిసరాలు బాగు చేయించాలని కోరారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మారెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం


బోనాలతో శోభాయత్రగా తరలివస్తున్న మహిళలు

ఎదులాపురం, జూన్ 29 : పట్టణంలోని శివాజీ చౌక్‌లో ప్రసిద్ధ మారెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల నడుమ మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని శోభాయత్రగా ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి పూజలు చేశారు.

కళాశాలను సందర్శించిన డీఐఈవో

సారంగాపూర్, జూన్ 29: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం డీఐఈవో జాదవ్ పరశురాం సందర్శించారు. ఈ సందర్భంగా అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, విద్యార్థులందరూ ప్రతి నిత్యం కళాశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం నుంచే ఎంసెట్ తరగతులు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు. సమావేశంలో ప్రిన్సిపాల్ మారుతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లను వెంటనే పెంచాలి

పెంబి, జూన్ 29 : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని దివ్యాంగుల జాతీయ వేదిక జిల్లా నాయకుడు తొడసం శంభు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల్లో మేనిఫెస్టోలో పేర్కొన్న దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, ఇతర పింఛన్లు రూ. 4 వేల హామీని నేరవేర్చాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడుస్తున్న పింఛన్ పెంపు గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లబ్ధిదారులను మోసం చేసినట్లేనన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, అలాగే బ్యాక్ లాగ్ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, 2016 ఆర్‌పీడబ్ల్యూడీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం

ఖానాపూర్ టౌన్, జూన్ 29: ఖానాపూర్ సీడీపీవోపై ఇటీవల కొందరు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని టీఎన్‌జీవో అనుబంధ సంఘం అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. శనివారం ప్రాజెక్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లడారు. ప్రతి నెల తమ నుంచి సీడీపీవో డబ్బులు వసూలు చేయడం లేదన్నారు. ఇటువంటి ఆరోపణలు చేయడం వల్ల తాము మానసికంగా కృంగిపోయి విధులు సక్రమంగా చేయలేకపోతున్నామన్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీవో నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రంగు సౌమ్యకు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న రంగు సౌమ్య

భైంసా, జూన్ 29 : కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో ఏఎస్ఐఏ యూనివర్సిటీ భైంసాకు చెందిన కూచిపూడి నృత్య కళాసేవకు రంగు సౌమ్యకు శనివారం డాక్టరేట్ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరుకోవాలి

ఉట్నూర్ రూరల్, జూన్ 29: ప్రయాణికులు సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఆర్టీసీ డీఎం కల్పన అన్నారు. శనివారం మండలంలోని ఎక్స్‌రోడ్ వద్ద ప్రయాణికులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ టూవీలర్‌పై ప్రయాణించే వ్యక్తులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని అన్నారు. ప్రయాణికుల కోసం తగు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సెక్షన్ మేనేజర్ కృష్ణ, ఎంఫ్ శ్రీకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా శక్తి పథకం రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

జైనథ్, జూన్ 29 : మహిళా సంఘాల సభ్యులను ఆర్థికంగా ఆదుకునేందుకు గాను మహిళా శక్తి పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరంజి శాఖ మేనేజర్ సతీశ్ దేశ్‌పాండే అన్నారు. శనివారం కరంజి బ్రాంచ్ పరిధిలోని గ్రామాల్లోని వీవోఏలతో సీబీఆర్ఎం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘ సభ్యురాలుగా విధిగా జీవిత బీమా కలిగి ఉండాలన్నారు. బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా నెలనెల కిస్తులు చెల్లించాలన్నారు. మహిళ శక్తి ద్వారా పాడి గేదెలు, ఆవులు, కోళ్ల పెంపకం కిరాణ ఇతర దుకాణాల కోసం బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారన్నారు. సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ సుమన్ రెడ్డి, సీసీ గంగారాం, వీవోఏలు గణేశ్, రఫీ, ప్రకాశ్, అనురాధ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌పై విచారణ

పెంబి, జూన్ 29: మండలంలోని రాంగూడ అంగన్‌వాడీ టీచర్‌పై వస్తున్న ఆరోపణలపై ఐసీడీఎస్ జిల్లా అధికారి నాగామణి శనివారం రాంగూడలో పర్యటించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాంగూడ అంగన్‌వాడీ టీచర్‌పై ఇటీవల పలు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

డీజే శేఖర్‌కు సన్మానం

ఇచ్చోడ, జూన్ 29 : డీజే పాటలతో పాటు పాటలకు మ్యూజిక్ అందించి రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన మండల కేంద్రానికి చెందిన కల్లెపల్లి శేఖర్‌ను శనివారం సుభాష్‌నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. అలాగే ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కవి, గాయకులైన రేగుంట కేశవరామ్ పాడిన సామాజిక ఉద్యమ నేపథ్యంలో పాటలకు మ్యూజిక్ అందించిన కేశవరామ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్, సీనియర్ నాయకులు సుభాష్, సిరిసిల్ల భూమయ్య, మండలాధ్యక్షుడు చిట్టి రవి, మధుకర్, జిల్లా కార్యదర్శి సాయి పాల్గొన్నారు.